




# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 29-10-2023 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 43 పేజీలు : 08 వెల : 1 రూపాయి




## ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా
# ఆంధ్ర వైద్య కళాశాల పైలాన్ ఆవిష్కరణ

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. జిల్లా లో శనివారం నిర్వహించిన ఆంధ్రా వైద్య కళాశాల శత దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ యస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్రా వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల తరువాయి 8లో..



# 'వైఎస్సార్‌సీపీ యాత్రకు జనాదరణ'

## భీమిలి నియోజకవర్గం లో సామాజిక సాధికరక బస్సు యాత్ర




విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం లో, విజయనగరం జిల్లా గజపతినగరంలలో ముగించుకుని శనివారం విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం లో నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రా ప్రాంతీయ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎండాడ పెనోరమ హిల్స్ సమీపంలో గల వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల ఈరోజు బస్సు యాత్రకు జగన్మోహన్ రెడ్డి వచ్చినంతగా ఆనందంగా ప్రజలు స్వచ్ఛందంగా యాత్రకు తరలివస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా ఉన్న మీడియాతో బస్ యాత్ర విఫలం అయింది అని ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అంతేకాక ఎక్కడికి వెళ్లినా ప్రజలు.. రావాలి జగన్ కావాలి జగన్... అంటున్నారని 2024 ఎలక్షన్లలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి వైకాపా ప్రభుత్వం అధికారం లోనికి తథ్యం అని అన్నారు. తమ ప్రభుత్వం కుల మత జాతి భేదాలు లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందించేయమని అన్నారు. అంతేకాక నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కలిసి పోటీ చేసినా అధికారం లో కి జగన్మోహన రెడ్డి అని పునరుద్ఘాటించారు. అనంతరం వై వి సుబ్బారెడ్డి జండా ఊపి బస్సు యాత్ర ప్రారంభించారు, ముందుగా మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పథకం పనులు పరిశీలించారు అలాగే విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

### ఏపీ మంత్రి సీదిరి అప్పలరాజు


ఈ రాష్ట్రంలో ఇళ్లు లేని వ్యక్తులు రాజకీయం చేస్తున్నారు. పేదలకు ఇళ్లు ఇస్తుంటే చంద్రబాబు కోర్టుకు వెళ్లి అడ్డుకుంటున్నారు. సీఎం జగన్ ప్రజల కోసమే ఆలోచిస్తారు.

దళితులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. దళితులను అక్కున చేర్చుకున్న వ్యక్తం వైఎస్ జగన్. కేబినెట్‌లో దళితులకు పెద్దపీట వేసిన వ్యక్తి జగన్. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నాం"..

టీడీపీ హయాంలో అభివృద్ధి జరగలేదు. అప్పుడున్న తోక పత్రికలు బాబుకి వ్యతిరేకంగా ఏం రాయలేదు. చంద్రబాబు 600 హామీలు ఇచ్చారు..ఆ హామీలు అమలు చేయలేదు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మాదిరిగా తరువాయి 2లో..



## కేజీ నుంచి పీజీ వరకూ
# ఉచిత విద్య
## : రాహుల్ గాంధీ



రాయపూర్: ఉచిత విద్యతో పాటు సమాజంలోని వివిధ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ చేయూతనిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఛత్తీస్‌గఢ్ లోని భానుప్రతాప్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారంనాడు జరిగిన ఎన్నికల తరువాయి 2లో..

## చంద్రబాబును చంపేస్తామని
# బాహాటంగా చెబుతున్నారు



రాజమహేంద్రవరం: తెదేపా అధినేత చంద్రబాబును జైలులో బంధించి ఇవాళ్టికి 50 రోజులైందని.. ఏ తప్పూ చేయకపోయినా వ్యక్తిగత కక్షతోనే ఆయనను అరెస్టు చేశారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రజల మధ్యకు చంద్రబాబును రానీయకుండా చేస్తున్నారన్నారు. రాజ మహేంద్రవరం కేంద్ర కారాగారంలో జ్యుడిషియల్ రిమాండులో ఉన్న చంద్రబాబుతో భువనేశ్వరి, లోకేశ్ శనివారం ములాఖత్ అయ్యారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో లోకేశ్ మాట్లాడారు. " రాష్ట్రంలో వ్యక్తిగత కక్ష సాధింపులు ప్రత్యక్షంగా చూస్తున్నాం. రాజకీయ ప్రత్యర్థులు ఓడిపోయేందుకు కష్టపడటం సహజమే. చంద్రబాబు తరువాయి 2లో..

# ఉల్లి ధరల కట్టడికి కేంద్రం మరో నిర్ణయం

దిల్లీ: ఉల్లి ధరలు అదుపు చేయడానికి కేంద్రం మరో నిర్ణయం తీసుకుంది. ఉల్లి కనీస ఎగుమతి ధరను టన్నుకు 800 డాలర్లుగా నిర్ణయించింది. డిసెంబర్ 31 వరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని కేంద్రం తెలిపింది. దేశీయంగా ఉల్లి అందుబాటులో ఉంచడంతో పాటు ధరలు అదుపునకు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శనివారం ఓ నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబర్ 29 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుంది.

దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు ఘాటెక్కుతున్నాయి. ఉల్లి నాట్లు ఆలస్యంగా పడడం, దిగుబడి వచ్చేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉండడంతో దేశీయ మార్కెట్లో ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజధాని దిల్లీలో కిలో ఉల్లి ధర రూ.65-80 వరకు పలుకుతోంది. ఇ-కామర్స్ సంస్థలు, రిటైల్ స్టోర్లలో రూ.67 చొప్పున విక్రయిస్తుండగా.. చిన్న చిన్న విక్రేతలు కేజీ రూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లోనూ ఉల్లి కిలో రూ.60పైనే పలుకుతోంది. ధరల కట్టడికి చర్యలు చేపడుతున్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు 1.70 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్‌ను విడుదల చేసింది.


## నవంబర్ 2 నుంచి విశాఖలో జలవనరుల సంరక్షణపై
# అంతర్జాతీయ సదస్సు

### -జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జలవనరుల సంరక్షణపై నవంబరు 2 నుంచి 8వ తేది వరకు జిల్లాలో అంతర్జాతీయ సదస్సు జరగనుందని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ తెలిపారు. శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబరు 2 నుంచి 8వ తేదీ వరకు జరగబోయే జలవనరుల సంరక్షణపై అంతర్జాతీయ సదస్సును ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో ముందుకెళ్లి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సు విజయవంతానికి అనుసరించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు, ఐసిఐడీ, సిడబ్ల్యూసీ ఉన్నతాధికారులకు లైజన్ అధికారులు తరువాయి 2లో..

## ముకేశ్ అంబానీకి
# మరోసారి బెదిరింపులు..
### రూ.20 కోట్లు ఇవ్వాలని డిమాండ్



ముంబయి: ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీకి మరోసారి బెదిరింపులు రావడం కలకలం రేపింది. అంబానీ కంపెనీకి చెందిన ఓ ఈ-మెయిల్ ఐడీకి శుక్రవారం (అక్టోబరు 27) గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్‌వచ్చింది. "మా దగ్గర మంచి షూటర్లున్నారు. రూ.20కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం" అని ఆ మెయిల్‌లో ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో, ముకేశ్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీనిపై కేసు నమోదు చేసిన ముంబయి గామ్‌దేవీ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతేడాది తరువాయి 2లో..




# పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు . శనివారం మండలంలో దుప్పితూరు సచివాలయం పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అందులో నిర్వహించే వైద్య పరీక్షలు గురించి వైద్య ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏటికొప్పాకలో ప్రారంభించి దుప్పుతూరులో విజయవంతంగా పూర్తిచేశామన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , కో జడ్పిటిసి నర్మాల కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు , అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు , ఎంపీటీసీ శనివాడ జవ్వాలనాయుడు , గ్రామ నాయకులు , వైద్య సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## వైసీపీ బైక్ ర్యాలీతో ప్రత్యర్థులకు జలక్



విశాఖ రురల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక సాధికారిక బస్సుయాత్ర ను శనివారం భీమిలి నియోజకవర్గం లో వై వి సుబ్బారెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఇప్పటికే ఇచ్చాపురం, గజపతినగరాలలో విజయవంతంగా పూర్తి చేసుకుని యాత్ర ను భీమిలి లో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మధురవాడ వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ నా భూతో నా భవిష్యత్తు అనే విధంగా హైలైట్ గా నిలిచింది. సుమారు వెయ్యి బైకులతో బస్సు యాత్రకు అనుసంధానంగా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జై జగన్ అంటూ కోలాహలంతో కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. ఈ మధ్యకాలంలోనే ఓ ప్రతిపక్ష నేత తన పుట్టినరోజు వేదికగా బలపరీక్ష నిర్వహించగా దానికి బదులిస్తూ నిర్వహించిన బైక్ ర్యాలీతో భీమిలిలో అవంతి రాక తధ్యమని వైసిపి ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరని మరోసారి నిరూపించారు. ఇదే ఉషారు కొనసాగితే భీమిలిలో వైసిపి గెలుపు ఖాయమనే అంచనాలు పెరిగిపోతున్నాయి.

## సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు..



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** వివేకానంద శిష్యురాలు సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా Y.S.R.C.P. యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ పాల్గొని ముందుగా నివేదిత చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీవత్సవ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలకు ప్రభావితురాలై, ఐర్లాండ్ లో పుట్టిన మొట్టమొదటగా హిందూ మతాన్ని స్వీకరించిన విదేశీ మహిళ. ఆమె అసలు పేరు మార్గరెట్ ఎలిజబెత్ నోబెల్, వివేకానందుని బోధనలకు ప్రభావితమై ఆయన శిష్యురాలిగా, సిస్టర్ నివేదితగా మారింది. బంగ్లాదేశ్లో ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు వ్యాధిగ్రస్తులకు ఎన్నో సేవలందించిన సేవా మూర్తి. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వీరవనిత నివేదిత. ఆడపిల్ల విద్యాబోధన కి పాఠశాలలు కట్టించి, ఆడపిల్లల చదువుకు దోహద పడింది. ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ కూడా సేవలు అందించాలని ఆయన కోరారు. అనంతరం ట్యూషన్ విద్యార్థులకు స్టేషనరీ, మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు ట్యూషన్ విద్యార్థులు, సంస్థ సభ్యులు సుజాత భవాని రాణి రత్న నాగమణి మరియు ఉపాధ్యాయులు లక్ష్మణ్ కీర్తి రమా ప్రియ పాల్గొన్నారు.

# బాబు కోసం తమ్ముళ్లు ప్రత్యేక పూజలు



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని, లోకేష్ కు మనోధైర్యాన్ని కల్పించాలని టిడిపి విశాఖ పార్లమెంటరీ అధికార ప్రతినిధి, 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు పరిధి పీఎంపాలెంలో చివర బస్ స్టాప్ వద్దగల శ్రీ వైభవ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కావాలనే చంద్రబాబుని అరెస్ట్ చేసి కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తప్ప వేరేవాటి గురించి ఎప్పుడూ ఆలోచించే వ్యక్తి కాదనీ, ఎన్నికల్లో ఓటమి భయంతోనే అధికార పార్టీ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిందని పేర్కొన్నారు.

అలాగే తమ అధినేతకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.



29 వ వార్డ్ పందిమెట్ట వైస్సార్సీపీ కార్యకర్త మజ్జి అప్పల రాజు ఊపిరితిత్తులు సమస్యతో మరియు అతని భార్య మజ్జి లక్ష్మి గైనిక్ పెద్ద ఆపరేషన్ అయ్యింది . వైఎస్సార్సీపీ కార్యకర్త అయిన మజ్జి అప్పలరాజు కు తమ వంతు సహాయంగా ఎపి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ స్టేట్ డైరెక్టర్ లిపీతల వాసు అధ్వర్యంలో జగన్నాధ స్వామి ఆలయం ధర్మ కర్త వాకడ రాధ, బెవర మహేష్ స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ , బుల్లెట్ రవి జగన్నాథ్ స్వామి ఆలయ ధర్మకర్త ,కోరాడ సురేష్ స్టేట్ యూత్ సెక్రెటరీ, అరుగుల రాజు కుమార్ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త, సహాయ సహకారాలతో కుటుంబ పోషణ నిమిత్తం రైస్ బ్యాగ్ కిరాణా సామానులు అందించడం జరిగింది.. కార్యక్రమంలో ఆంజనేయ స్వామి ఆలయం ధర్మకర్త ఎలమంచిలి సంతోష్ మరియు కనకల రాజు మరియు పార్టీ నాయుకులు పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు సన్ స్కూల్ విద్యార్థి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10 న ఉమ్మడి విశాఖ జిల్లాలో , పరవాడ మండలం,ధర్మారాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన యోగా పోటీలలో కిటిన్ పేట సన్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న జి. శ్రీరామ్ విజేతగా నిలిచినట్లు సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు. అంతే కాకుండా నవంబర్ 1 నుండి 3 వరకు పశ్చిమగోదావరి జిల్లా,వీరవాసరం జడ్పీ హైస్కూల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగా పోటీలో పాల్గోనేందుకు అర్హత సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీరామ్ కు యోగా లో శిక్షణ ఇచ్చిన యోగా టీచర్లను ,వ్యాయామ శిక్షకులను సన్ స్కూల్ డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులు మంచి పేరు తెచ్చుకోవాలనీ ఆకాంక్షించారు.

# ‘వైఎస్సార్‌సీపీ యాత్రకు జనాదరణ’

ఇచ్చిన హామీలు అన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. ముసుగులు తీసి ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు కలుస్తున్నట్టు ప్రకటించారు. అప్పుల ఊబిలో ఏపీ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రాలు పరిమితికి మించి అప్పులు చేస్తే కేంద్ర ఆర్థిక శాఖ చూస్తూ ఊరుకోదు”

ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ

ఏపీలో నాడు–నేడుతో చదువులు మెరుగుపడ్డాయి. బాబు హయాంలో విద్యలో ఏపీ 15వ స్థానంలో ఉంటే.. ఇప్పుడు 3వ స్థానంలో ఉంది. ఏపీలో పేదరికం 11.5 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. పేదల ఇళ్ల నుంచి డాక్టర్లు, ఐఏఎస్‌లు రావాలని సీఎం జగన్ ఆలోచన చేశారు. బాబు హయాంలో ప్రజాధనం దోచుకున్నారు. సీఎం జగన్ పైసా.. పైసా పొదుపు చేసి ప్రజాసంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నారు. భువనేశ్వరిది నిజం యాత్ర కాదు.. అసత్య యాత్ర.

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అంబేద్కర్ ఆలోచనలకు తగ్గట్లు సీఎం జగన్ పాలన సాగుతోంది. దళితులు, అణగారిన వర్గాలకు సీఎం జగన్ రాజ్యాధికారం ఇచ్చారు. అందరితో సమానంగా అణగారిన వర్గాలకు మేలు జరుగుతోంది. పవన్, లోకేష్, చంద్రబాబుకు ఈ రాష్ట్రంలో కనీసం ఇల్లు లేదు. ఏపీలో నివాసం లేని నాయకులకు ఇక్కడ మాట్లాడే హక్కు లేదు. పేదలకు కార్పొరేట్ వైద్యం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోంది. 76 శాతం నిధులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఈ ప్రభుత్వం ఇచ్చింది. చంద్రబాబు, ఎల్లో మీడియా ఇక్కడి ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టారు.

మంత్రి మేరుగు నాగార్జున

ఉత్తరాంధ్ర రీజియన్‌లో విశాఖ నుంచి వైఎస్సార్‌సీపీ బస్సు యాత్ర నేటి మధ్యాహ్నం భోగిపాలెం నుండి ర్యాలీగా ప్రారంభం అవుతుంది. తగరపువలస ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రీజినల్ ఇంఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, పలువురు నేతలు హాజరు కానున్నారు.

ఈ కార్యక్రమం లో మంత్రులు బొత్స సత్యనారాయణ ,శిదిరి అప్పలరాజు, కారుమూరు నాగేశ్వరరావు, మేయర్ గోలగాని వెంకట హరి కుమారి,విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు,భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెసిలు వంశీకృష్ణ యాదవ్, వరుద్ కల్యాణి,మాజీ మంత్రి బాలరాజు, ఎస్ ఏ రెహ్మాన్, కే కే రాజు,అక్రమాని వెంకటరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నాయకుల , మహిళా నాయకురాలు తదితరుల పాల్గొన్నారు.

## నవంబర్ 2 నుంచి విశాఖలో జలవనరుల సంరక్షణపై

# అంతర్జాతీయ సదస్సు

సమన్వయవారధులుగా పనిచేయాలని సూచనలు జారీ చేసారు. రైల్వే స్టేషన్, ఎయిర్పోర్టు లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిధులు నగరంలో ఉన్న సమయంలో అరకు, తాటిపూడి రిజర్వాయర్ వంటి పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. లైజన్ అధికారులు తాము సేవలు అందించే ప్రతినిధులు జిల్లాలో సందర్శించినప్పుడు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలకాలని, వాహనం, బస, ఆహార ఏర్పాట్లు, తదితర ఆతిధ్య సేవలను లోపరహితంగా ఉండాలని కోరారు. అధికారులందరూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, కలక్టరేట్ పరిపాలనాధికారి ఈశ్వరరావు , ఇరిగేషన్ ఎస్ఇ సూర్య కుమార్, టూరిజం రీజనల్ డైరక్టర్ శ్రీనివాస పాణి, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## చంద్రబాబును చంపేస్తామని

# బాహాటంగా చెబుతున్నారు

చనిపోవాలి.. చంద్రబాబును చంపేస్తామని వైకాపా నేతలు బాహాటంగా చెబుతున్నారు. కేసుతో సంబంధం లేని నా తల్లిని కూడా జైలుకు పంపిస్తామని వైకాపాకు చెందిన మహిళా మంత్రి వ్యాఖ్యానించారు. ‘నిజం గెలవాలి’ పేరుతో ప్రజల్లోకి నా తల్లి వెళ్తే ఆమెను కూడా అరెస్టు చేస్తామంటారా? 50 రోజులుగా చంద్రబాబును జైలులో ఉంచి ఏం సాధించారు. కొత్త ఆధారం ఒక్కటైనా ప్రజల ముందు పెట్టారా? స్కిల్, ఫైబర్‌నెట్ ఏ కేసులోనైనా కొత్త ఆధారాలు ఏమైనా చూపారా? పార్టీ ఖాతాకు డబ్బులు వచ్చాయని ఒక్క ఆధారమైనా చూపారా?ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేస్తున్నా. స్కిల్ కేసులో మా కుటుంబ సభ్యులు, మిత్రుల పాత్ర లేదు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా అవినీతి చేయలేదు. మా ఆస్తులు, ఐటీ రిటర్న్‌లు ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నాం.

చంద్రబాబును బయటకు రానీయకుండా లాయర్ ఫీజుకు రూ.పదేసి కోట్లు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 32 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది.. రైతులను పట్టించుకునే నాథుడే లేడు. రైతుల కోసం కాకుండా బస్సు యాత్ర పేరుతో గాలి యాత్ర చేస్తున్నారు. నిరుద్యోగ సమస్యతో యువత చాలా ఇబ్బంది పడుతోంది. వైకాపా నాయకుడికి దారి ఇవ్వలేదని బస్సును ఆపి డ్రైవర్‌పై దాడి చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాడి చేసిన వారిపై ఇంతవరకు చర్యలు లేవు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. సైకో జగన్‌ను వదిలిపెట్టం.. ప్రజల తరఫున పోరాడుతాం” అని లోకేశ్ స్పష్టం చేశారు.

## ముకేశ్ అంబానీకి మరోసారి బెదిరింపులు..

కూడా అంబానీ కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హర్‌కిసాన్‌దాస్ ఆస్పత్రికి బెదిరింపు ఫోన్ వచ్చింది. ఆసుపత్రిని పేల్చేస్తామని, అంబానీ కుటుంబాన్ని చంపేస్తామని నిందితుడు బెదిరించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. 2021లో అంబానీ నివాసం ఆంటిలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన వారం రోజులకే స్కార్పియో యజమాని మన్‌సుఖ్ హీరేన్ అనుమానాస్పద రీతిలో చనిపోయారు. ఈ కేసులను తొలుత ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజే దర్యాప్తు చేపట్టగా.. తర్వాత ఆయనే ప్రధాన సూత్రధారిగా తేలడం గమనార్హం. దీంతో ఎన్‌ఐఏ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఘటన తర్వాత నుంచి ముకేశ్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వమే భద్రత కల్పిస్తోంది.

## కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య

ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కిండర్ గార్డెన్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకూ ఉచిత విద్యను అందిస్తామని చెప్పారు. నవంబర్ 7న తొలి విడత ఎన్నికల జరగనున్న 20 నియోజకవర్గాల్లో భానుప్రతాప్‌పూర్ ఉంది. అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తే రాజీవ్ గాంధీ ప్రోత్సాహన్ యోజన కింద బీడీ ఆకుల ధరను రూ.4,000కు పెంచుతామని, ఇతర మైనర్ ఫారెస్ట్ ఉత్పత్తుల కనీస మద్దతు ధర రూ.10 పెంచుతామని హామీ ఇచ్చారు. గిరిజన ఆధిపత్యం ఉన్న బస్తర్ ప్రాంతంలో బీడీ ఆకు పంట, సేకరణ ప్రజల ప్రధాన జీవనాధారంగా ఉంది. కులగణన విషయంలో ప్రధానమంత్రి వైఖరిని కూడా రాహుల్ తన ప్రసంగంలో తప్పుపట్టారు. తన ప్రసంగాల్లో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) గురించి మాట్లాడే ప్రధాని...కులగణన విషయంలో ఎందుకు వెనకంజ వేస్తున్నారని నిలదీశారు. దేశంలో కులగణన నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. ఎంపిక చేసిన కొద్ది మంది పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే బీజేపీ పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ రైతులు, దళితులు, కార్మికులు, ఆదివాసాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గిరిజనులను ఆదివాసీలుగా పిలవడానికి బదులు వనవాసీలుగా బీజేపీ సంబోధించడం గిరిజన సంస్కృతి, చరిత్ర, భాషను అవమానపరచడమేనని విమర్శించారు.

# బ్యాంకు ఉద్యోగులకు త్వరలో గుడ్‌న్యూస్

దిల్లీ: బ్యాంకు ఉద్యోగులు త్వరలో గుడ్‌న్యూస్ వినే అవకాశం కల్పిస్తోంది. వేతన పెంపుతో పాటు వారానికి ఐదు రోజుల పని విధానం త్వరలో అమలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు చర్చలు జరుపుతున్నట్లు ఓ ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది. బ్యాంకు యాజమాన్యాలతో కూడిన ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఉద్యోగులకు 15 శాతం వేతన పెంపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. అయితే, అంతకంటే ఎక్కువ వేతనం పెంచాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నట్లు తెలిసింది. కొవిడ్ సమయంలోనూ అవిశ్రాంతంగా సేవలందించడం, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయడంతో పాటు ఇటీవలి కాలంలో బ్యాంకుల లాభాలు పెరిగిన నేపథ్యంలో ఆ మేర ఉద్యోగులకు మెరుగైన వేతన పెంపు కోసం ఉద్యోగ సంఘాలు పట్టుబడుతున్నాయి. దీనిపై త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు ఐదు రోజుల పని విధానం గురించి ప్రభుత్వానికి ఇండియన్ బ్యాంకింగ్ అసోసియేషన్ (ఐబీఏ) ఇది వరకే ప్రతిపాదనలు పంపింది. దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్‌బీఐ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. ఇప్పటికే ఎల్‌ఐసీలో 5 రోజుల పని విధానం అమలవుతోంది. దీంతో బ్యాంకులు, ఉద్యోగ సంఘాలు ఈ డిమాండ్‌ను తెరపైకి తెచ్చాయి.

ప్రస్తుతం బ్యాంకులకు రెండో, నాలుగో శనివారం సెలవు దినంగా ఉంది. ఒకవేళ కొత్త పని విధానానికి ఆమోదం లభిస్తే.. బ్యాంకులు కేవలం వారంలో ఐదు రోజులు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి.

# 30 నుండి మండలకాల మహా అన్నప్రసాద వితరణ ప్రారంభం

**- మాల ధరించిన భక్తులందరికీ శుభ్రత కలిగిన అన్న ప్రసాదాన్ని మధ్యాహ్నం 12:30 నుండి 2:30 గంటల వరకు అందిస్తాం**

**- వైర్లెస్ కోదండ రామాలయంలో శ్రీ హరిహరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధుల వెల్లడి**



ద్వారకానగర్(విజయభాను న్యూస్): శ్రీ హరిహరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ కోదండ రామాలయం సంయుక్తంగా మండలకాల మహా అన్నప్రసాద వితరణ మహోత్సవానికి ఈ నెల 30 నుండి శ్రీకారం చుట్టినట్లు గురు స్వాములు కడగల శ్రీను, కంచుమూర్తి వెంకట రమణ మూర్తి తెలిపారు. అల్లిపురం వైర్లెస్ కాలనీ శ్రీ కోదండ రామాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్వాములతో కలిసి మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల ధరించిన భక్తులందరికీ ప్రతి ఏటా మాదిరిగా శుభ్రత కలిగిన అన్న ప్రసాదాన్ని మధ్యాహ్నం 12:30 నుండి 2:30 గంటల వరకు అందించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు మండల కాలం వరకు అయ్యప్ప స్వాములకే కాకుండా ఏ మాల ధరించిన భక్తులైన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గత ఐదేళ్లుగా దిగ్విజయంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నదాన ప్రభువైన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో అధికారులు, కాలనీవాసులు, దాతలు సహకారంతో ఈ మహత్తరమైన కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అన్నదాన ముగింపు రోజున భారీ ఎత్తున అంగరంగ వైభవంగా అంబలంపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ సమావేశంలో స్వాములు కోటేశ్వరరావు, మన్మధరావు, అవతార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, బాలశంకర్, సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎం.సిలో ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దినకర్ ఆంధ్ర వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాలకు విశాఖ నగరానికి విచ్చేయు చున్నందున, ఆంధ్ర వైద్య కళాశాల నందు ప్రారంభోత్సవ కార్యక్రమాల ఏర్పాటల్లో ఎటువంటి ఆటంకాలు, లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జివిఎంసి అధికారు లకు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. శనివారం ఆయన జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ బి.నరేష్ కుమార్, నాల్గవ జోనల్ కమిషనర్ శివప్రసాద్ తో కలిసి ఆంధ్ర వైద్య కళాశాల ను సందర్శించారు. ముందుగా ఆంధ్ర వైద్య కళాశాల ప్రాంగణంలో భారత ఉప రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేయనున్న C ఆకారం గల పైలాన్, ఆవిష్కరించనున్న శిలాఫలకం ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ వైభవాన్ని, శతాబ్ది చరిత్రను, ప్రముఖుల చిత్రపటాలను ఫోటో ఎగ్జిబిషన్ రూపంలో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఆవరణను పరిశీలించి, ఆయా ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు, లోపాలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జివిఎంసి అధికారులకు ఆంధ్ర వైద్య కళాశాల అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోషి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ.వీ. సత్యనారాయణ, సహాయ వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆంధ్ర మెడికల్ కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, శానిటరీ సూపర్ వైజర్ కిషోర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చొరవ అభినందనీయం

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అభినందించారు. త్వరలో నాక్ కమిటీ ఏయూను సందర్శిస్తున్న నేపథ్యంలో ఆయన వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈరోజు ఇంజనీరింగ్ కళాశాలలో పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో కళాశాల ఆవరణలో ఉన్న పలు చెట్లకు ఏయూ ఎన్సిసి విద్యార్థులు రంగులు వేస్తూ కనిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. తమ కళాశాలను సుందరంగా తీర్చిదిద్దడంలో తమవంతు భూమికను, బాధ్యతను తాము స్వీకరిస్తున్నామన్నారు. ఇది తమకెంతో సంతోషాన్ని ఇస్తోందని విద్యార్థులు అన్నారు. విద్యార్థులు చొరవ తీసుకుని తమ కళాశాలను సుందరంగా తీర్చిదిద్దే పనుల్లో భాగస్వామ్యం కావడం పట్ల రిజిస్ట్రార్ సంతోషం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ వెంట ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, డాక్టర్ ఎన్.ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్‌ను అభినందించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ని మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అభినందించారు. ఈ రోజు రిజిస్ట్రార్‌ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అంబేద్కర్ విజన్‌పై పుస్తకాన్ని రచించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రిజిస్ట్రార్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆచార్య లక్ష్మీ ప్రసాద్‌కి రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్ బహూకరించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



రాజాం (విజయభాను న్యూస్) : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం పేదలకు వరమని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత డాక్టర్ తలే రాజేష్ అన్నారు. శనివారం మండలంలో గడిముడిదాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

పేద ప్రజలకు క్షేత్ర స్థాయిలో కార్పోరేట్ వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని వెల్లడించారు. అనంతరం మెడికల్ క్యాంపును, పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో రాజాం ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, రాజాం పీఏసీఎస్ అధ్యక్షులు వాకముల్ల చిన్నంనాయుడు, జేసీఎస్ కన్వీనర్ కామోదులు శ్రీనివాసరావు, ఎంపీడీఓ శంకరరావు, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ఓ ప్రభంజనం - సూర్య బలిజ సంఘం డైరెక్టర్ ఛాయాదేవి



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : సామాజిక సాధికారిక బస్సు యాత్ర చేస్తుంటే వైసిపి విజయోత్సవ యాత్రల ఉందని మధురవాడకి చెందిన సూర్య బలిజ సంఘం డైరెక్టర్ మద్దుల ఛాయాదేవి అభిప్రాయం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా మంత్రులతో కలిసి నిర్వహిస్తున్న సామాజిక సాధికారిక బస్సు యాత్రలో ఆమె పాల్గొన్నారు, ఇప్పటివరకు ఇచ్చాపురం, గజపతినగరాలలో యాత్రను పూర్తిచేసుకుని శనివారం భీమిలి నియోజకవర్గం లో జరిగిన యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేయగలుగుతున్నామని అదేవిధంగా 2024లో వైసిపి అధికారంలోకి రావడం తధ్యమని పేర్కొన్నారు. అలాగే ఈ బస్సు యాత్రలో పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమం అందించడంలో వైసీపీ ముందుందని గుర్తు చేశారు. ఈ బస్సు యాత్ర ద్వారా ప్రజలు మరింత దగ్గరయ్యారని ఎక్కడ చూసినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. యాత్రలో యాత సంగం చైర్పర్సన్ పిల్లి సుజాత, నగరాల చైర్ పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ, కరణాల సంఘం చైర్పర్సన్ కే.అనూష తదితరులు పాల్గొన్నారు.

# విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : సామాజిక దృక్పథంతో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. అల్లిపురం వెంకట గౌరీ గ్రంధాలయం వేదిక పై నిర్వహించిన లివిల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలకు అయన ముఖ్య అతిధిగా హాజరై ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.మరో ముఖ్య అతిధి లివిశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జిలి మాట్లాడుతూ లివిల్లూరి డాక్టర్ చక్రవర్తి,తిరుమలాదేవి దంపతులులి ట్రస్ట్ ద్వారా పలువురిని ఆదుకుంటున్నారని ప్రశంసించి ట్రస్ట్ ద్వారా చక్రవర్తి దంపతులు ఎంతోమంది విద్యార్థులకు, నిరుపేదలకు,పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అనేకమంది పేదలకు సహాయమందిస్తూ ఆదుకుంటున్న చక్రవర్తి దంపతులు అభినందనీయులన్నారు గత తొమ్మిదేళ్లగా విల్లూరి చిన్నతల్లి ట్రస్ట్ చేస్తున్న సేవాకార్యక్రమాలు, ముఖ్యంగా కరోనా సమయంలో ఎంతోమం దికి అండగా నిలిచిన తీరు తనను ఎంతగానో ఆకట్టు కుందన్నారు..అనంతరం ట్రస్టు నిర్వాహకుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి పుట్టిన రోజు సందర్భంగాలి అభిమానులు, కార్యకర్తల కేరింతలమధ్య అతిధుల సమక్షంలో చక్రవర్తి దంపతులు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా చక్రవర్తి రాజకీ యంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని అతిధులు ఆకాంక్షించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జీవీఎంసీ 33 వ వార్డుకు చెందిన రెండువందల మంది పేద మహిళలకు చీరలు, జాకెట్ లు,పళ్ళు అతిధుల చేతులమీదుగా పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్ధనా కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు,అక్రమ కేసులనుంచి నుంచి కడిగిన ఆణిముత్యంలా బయటపడాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో వెంకట గౌరీ సంఘం అధ్యక్షుడు భీసెట్టి శ్రీను, అల్లిపురం గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు పెంటకోట రఘు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు చిన్న రహమాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జఫ్రుల్లా, దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదర్ లక్ష్మి, 31 వ వార్డు కార్పొరేటర్ క్యాండిడేట్ గాయత్రి పని కుమారి, దక్షిణ నియోజకవర్గం వార్డు అధ్యక్షులు సీఎం రమణ , కోనాడ చిన్న, సారిపిల్లి మహేష్, వాసుపల్లి రామ్ కుమార్, కన్నం వెంకటరమణ ,దాసన సత్యనారాయణ, శరగడం భాస్కర్ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై విల్లూరి డాక్టర్ చక్రవర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు శనివారం స్థానిక టి డి పీ కార్యాలయంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి 45 రోజులు పాటు నిర్వహించాలని తెలియజేశారు అలాగే ఓటర్ వెరిఫికేషన్, కుటుంబసధికార సారథులు, టెలిగ్రామ్ బాట్ ,సంస్థగత నిర్మాణం పెండింగ్ ఉన్న క్లస్టర్ మరియు యూనిట్ బూత్ కమిటీల నియామకాల కొరకు నియోజకవర్గ విస్తృత సమావేశంలో అజెండాగా ముఖ్య విషయాలు ప్రస్తావించి నాయకులకు కూలంకుశంగా వివరించి నియోజకవర్గంలో చేయవలసిన కార్యక్రమాల గురించి తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ వెరిఫికేషన్ అనేది అత్యంత ప్రాధాన్యమైన విషయం అని దీన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఓటర్ ని వారి ఓటును ఉందో లేదో చూసుకొని ఓటర్ లిస్టులో పొందుపరచుకోవాల్సిందిగా ఇంటింటికీ వెళ్లి పరిశీలించి బిఎల్ఎలు బిఎల్వోలతో కలిపి ఖచ్చితమైన వాటర్ లిస్ట్ లను తయారు చేసుకొని ఎన్నికలకు స్వచ్ఛంగా దొంగ ఓట్లకు తావు లేకుండా నిజాయితీగా ప్రజాక్షేత్రంలో ఎన్నికలకు వెళ్లాలని అలాగే బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ అనే మ్యానుఫెస్టోను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి నాయకుడు కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టి తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసే మంచిని వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కొట్నీ బాలాజీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మొల్లి లక్ష్మణరావు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పిల్లా వెంకట్రావు రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గాడు అప్పలనాయుడు సరగడ అప్పారావు మీసాల సత్యనారాయణ చిలక నర్సింగరావు విశాఖ పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సీతాపతి మంగాదేవి మోటూరి కనక రత్నం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బోయ రమాదేవి భీమిలి నియోజకవర్గం వాణిద్య విభాగ ఉపాధ్యక్షులు యరబాల అనిల్ ప్రసాద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు బడిగంటం నీలకంఠం నాలుగో వార్డ్ పార్టీ అధ్యక్షులు పాసి నర్సింగ్ రావు చెట్టుపల్లి గోపి గారు వెల్లంకి ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు తాల్ల వలస ఎంపిటిసి కోరాడ రమణ కాళ్ళ సత్యనారాయణ గారు వియ్యపు పోతురాజు కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు

# పెద్ద మొత్తంలో వాలంటీర్ల నమోదు కావాలి

## - జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, అక్టోబర్ 28:- దేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఒక స్వచ్ఛంద మానవతా సంస్థ అని జనరల్ సెక్రెటరీ ఎ కె పరీడా అన్నారు. శనివారం అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా గా జనరల్ సెక్రెటరీ ఎ కె పరీడా మాట్లాడుతూ రెడ్ క్రాస్ లో అందరూ సభ్యత్వం పొందాలన్నారు. రాష్ట్రంలో లక్షా యాభైవేల మంది ఎన్.సి.సి క్యాడిట్ లు సభ్యులుగా చేరడం జరిగిందన్నారు. దేశంలో రాష్ట్రం మొదటి స్థానం, రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా మెదటి స్థానంలో నిలిచిందిని ఆయన అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఒక మిలియన్ యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల నమోదు చేయడం ఈ సొసైటీ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. వాలంటీర్ల నమోదు కొరకు http//.ircsskl.gov.in అనే వెబ్ సైట్ ను ఆయన ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ యాప్ యొక్క లక్షణాలను, పనితీరును ఆయన వివరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రపంచంలో 190 దేశాలలో,16 మిలియన్ల వాలంటీర్లతో సేవలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. చదువు, నైపుణ్యంతో పాటు మానవత్వం ఉంటేనే గుర్తింపు ఉంటుందన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రారంభమైనప్పటి నుండి స్వయంసేవకంగా ఉందని, సొసైటీ యూత్, జూనియర్ వాలంటీరింగ్ ప్రోగ్రామ్‌లను కలిగి ఉందన్నారు. ప్రజలు ప్రేమ,అభిమానం, శాంతి, సుఖసంతోషంతో ఉండాలంటే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఉద్యమంలో పాల్గొని, ఉద్యమాన్ని సఫలీకృతం చేసేందుకు మనమందరం కృషి చేయాలని అన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్షర్ శ్రీకేష్ బి లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో పెద్ద మొత్తంలో యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు.

# విజయభాను సంపాదకీయం

## వలస వెతలు

కర్ణాటకలోని చిక్‌బళ్లాపురం సమీపంలో రోడ్డు ప్రమాదంలో 13 మంది వలస కార్మికులు చనిపోవడం దిగ్భ్రాంతికరం. వీరిలో అత్యధికులు శ్రీసత్యసాయి జిల్లాకు చెందినవారే. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావంతో అనేక ప్రాంతాల్లో కరువు నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేకపోవడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న దరిమిలా కరువు సీమల నుంచి వలసలు అనివార్యమవుతున్నాయి. పొట్ట చేత పట్టుకొని బతుకుజీవుడా అంటూ పట్టణాలకు వలసపోతున్న అభాగ్యులు ఇలా నడిదారిలో రోడ్డు ప్రమాదాలకో..మరో విపత్తుకో బలైపోతుండటం దయనీయం. కొన్నాళ్ల కిందట ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నఊరిలో పనుల్లేక మరో ప్రాంతానికి వెళ్తూ దారిమధ్యలో విద్యుత్ తీగలు తెగిపడటంతో ఆరుగురు వ్యవసాయ కార్మికులు చనిపోవడం ఎంతటి విషాదాన్ని మిగిల్చిందో చూశాం. రాష్ట్రంలోనే కాదు.. దేశం నలుమూలలా వివిధ ప్రాంతాలకు, గల్ఫ్ లాంటి దేశాలకు వలస వెళ్తూ దారిమధ్యలో అసువులు బాస్తున్న బడుగుజీవులు ఎందరో! కోవిడ్ సమయంలో దారిలో నేలరాలిన శ్రమజీవులెందరో! గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి కల్పించి జీవనోపాధులు మెరుగుపరిస్తే ప్రజలు ఉన్నచోటే పదిలంగా పనిచేసుకుంటారు. ఇలాంటి విషాద ఉదంతాలు జరిగేవి కాదు.

దేశ స్థూల జాతీయోత్పత్తిలో 10 శాతం వలస కార్మికుల నుంచి లభిస్తోందని అంతర్జాతీయ కార్మికుల సంస్థ (ఐఎల్ఓ) నివేదించింది. జాతి నిర్మాణంలో ఇంత పెద్ద వాటా కలిగిన వలస జీవుల బతుకులు మాత్రం గాల్లో దీపాల్లానే ఉన్నాయి. 2011 జనగణన ప్రకారం దేశంలో 121 కోట్ల మంది జనాభా ఉండగా అందులో 45.6 కోట్ల మంది వలస కార్మికులే. మన రాష్ట్రంలో సమారు 30 లక్షల మంది వరకు వలస కార్మికులున్నట్లు అంచనా. ఐక్యరాజ్యసమితి తాజాగా వెలువరించిన గణాంకాల ప్రకారం దేశ జనాభా 142 కోట్లుగా ఉంటే అందులో సుమారు మూడింట రెండింతలు 35 ఏళ్ల లోపు వయస్సున్నవారే. వీరిలో అత్యధిక మంది గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి శివారు ప్రాంతాల్లో నివసిస్తూ డ్రైవర్లు, హెల్పర్లు, దుకాణాలు, ఇళ్లలో దినసరి కూలీలుగా, భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తూ బతుకెళ్లదీస్తున్నవారే. సొంతూరిని, అమ్మనాన్నల అనురాగాన్ని, బంధుగణ ఆత్మీయతను కాదని పరాయిచోటుకి ప్రజలు వలసకట్టడానికి రెండు ప్రధానమైన కారణాలు కనిపిస్తాయి. మొదటిది జీవనోపాధి, మెరుగైన కూలిరేట్లు, వేతనాలు. మరొకటి మెరుగైన బతుకు కోసం. వర్షాలు పడక, తినడానికి తిండి లేక, త్రాగడానికి మంచినీరు కొనలేక, వ్యవసాయ పనులు గగనమై, జీవనాధారం కరువై, ఏదైనా పని చేసుకొని బతుకెళ్లదీయొచ్చున్న ఆశతో పల్లె ప్రజ పనులెత్కుంటూ మరోచోటుకి పయనమవుతోంది. ఉన్నచోటే మెరుగైన వేతనాలతో పనులు దొరికితే, తిండి, నీరు సమృద్ధిగా దక్కితే సొంతూరిని వీడే అవసరమే రాదు. ఉన్నచోటే ఉపాధి కల్పించలేని పాలకులకు కనీసం వలస వెళ్తున్నవారికి గుర్తింపు కార్డులివ్వడం, వైద్య సేవలు, బీమా వంటి కనీస సౌకర్యాలు కల్పించడం వంటి సోయి కూడా లేదు. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఇందుకు మినహాయింపు. దేశానికే ఆదర్శనీయమైన విధానాలు అమల్జేస్తున్నాయి.

కరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వలస కార్మికులను అతిథి కార్మికులుగా గౌరవిస్తోంది. రాష్ట్ర పురోభివృద్ధిలో వలస కార్మికుల కృషి ఎంతో ఉందని కొనియాడుతూ తమిళనాడు ప్రభుత్వం అండదండలందిస్తోంది. వలస కార్మికుల కారిడార్లను గుర్తించి ప్రత్యేక వైద్య సదుపాయాలు, వసతి సౌకర్యాలను కల్పించడంతో పాటు కోవిడ్ సమయంలో వలస కార్మికులకు కేరళ అందించిన సహాయాలకు ప్రపంచ నలుమూలాల నుంచి ప్రశంసలు దక్కాయి. కుడుంబ శ్రీ పథకాన్ని అమల్జేస్తున్న కేరళ.. ఉన్నచోటే ఉపాధి కల్పిస్తూ వలసల నివారణకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ సహకరించకపోయినా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమల్జేయడమేగాక పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పథకాన్ని కేరళ ప్రభుత్వం దిగ్విజయంగా అమల్జేస్తూ ప్రత్యామ్నాయ దివిటిని వెలిగించింది. చిక్‌బళ్లాపురం వంటి విషాదాంతాలు పునరావృతం కాకూడదనుకుంటే కరువు నివారణ చర్యలను తక్షణమే చేపట్టాలి. గ్రామాల్లో జీవనోపాధులు పెంపొందించేలా కుటీర పరిశ్రమలకు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమివ్వాలి. కేరళ తరహాలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకూ విస్తరింపజేసి కనీసం రూ.600 రోజువారీ వేతనంతో ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలి.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి రోడ్డు ప్రమాదాలను నివారించండి

- కర్బనఉద్గారాలు తగ్గించండి.
- అవసరం లేని వాహన ప్రయాణాలు వద్దే వద్దు.
- ప్రభుత్వ రవాణా వ్యవస్థను వినియోగించండి.
- కుమారి గంగ, ప్రిన్సిపాల్. కేజిబివి విద్యా సంస్థ.




భీమిలిపట్నం (విజయభాను న్యూస్): ట్రాఫిక్ రూల్స్ పాటించండి రోడ్డు ప్రమాదాలను నివారించండి అని భీమిలి సంస్థ లోని కేజీబీవీ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ కుమారి గంగ అన్నారు. ఈ మేరకు శనివారం తమ విద్యాసంస్థలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో రహదారి ప్రమాదాలు గురించి నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రోజురోజుకీ పెరుగుతున్న ప్రమాదాల వల్ల చాలా కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. అవసరం లేకుండా వాహనాలపై తిరగవద్దు అన్నారు . కర్బనఉద్గారాలు నివారించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రవాణా వ్యవస్థను వినియోగిం చాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. ప్రపంచంలో మీరు ఒక్కరే కానీ మీ కుటుంబానికి మీరే ప్రపంచం అన్నది గుర్తుంచుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్ పావని, అధ్యాపకులు ఆర్ కీర్తి, కే యశోద, కుసుమ కిరణ్, పి శాంతి, బివి స్రవంతి, వసంత, జి మహాలక్ష్మి, టి యశోద, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్లు రాజేశ్వరి, రవితేజ పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

# రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు



కాకినాడ, అక్టోబర్ 28, : జిల్లాలో వరి పంట చివర దశకు వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తతో వ్యవహరించి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా కృతికా శు క్లా..జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. రెవిన్యూ అంశాలకు సంబంధించి రీ సర్వే, జాతీయ

రహదారులకు, మార్కెఫెడ్ కు సంబంధించి గోదాములకు అవసరమైన భూసేకరణ, వ్యవసాయ శాఖకు సంబంధించి పీఎం కిసాన్ కేవైసీ, ఎరువులు సరఫరా, మిల్లెట్స్ సాగు వివరాలు, హౌసింగ్ శాఖకు సంబంధించి లేఔట్ పనులు, గృహ నిర్మాణాలు, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ప్రభుత్వ శాశ్వత భవనాలు, జాతీయ ఉపాధి పథకం పనులు, శ్వామిత్వా, జల్ జీవన్ మిషన్ వంటి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశు క్లా మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయానికి సంబంధించి వరి పంట కీలక దశలో ఉన్నందున సాగు నీరు కొరత లేకుండా శివారు భూములకు సాగునీరు అందే విధంగా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు వ్యవసాయ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. రైతులందరి చేత ఈ-కెవైసీ ప్రక్రియ పూర్తి చేయించాలన్నారు. జాతీయ రహదారులు, మల్టీ పర్పస్ ఫెసిలిటీ(ఎంపీఎఫ్సీ) గోదాముల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డి, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, డీపీవో ఆర్.విక్టర్, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్. సూర్యప్రకాశరావు, ఏడి సర్వే బి.లక్ష్మి నారాయణ, డీసీవో దుర్గాప్రసాద్, ఏడి మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవోలు ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కవి సమయం

## శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంగ్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఒర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు


# పంచాంగం

బ॥పాడ్యమి రా.12.23
అశ్విని ఉ. 6.59, వ.సా.4.18ల 5.51
ఆదివారం
29 -10 -2023

**మేషం:** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం :** ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యో గులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిథునం :** చిన్న తరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్ర యాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. **కర్కాటకం :** ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం :** మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య :** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. **తుల :** దూర ప్రయా ణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవ సరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం :** విద్యా ర్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు :** వాహనం నడుపు నపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్క రిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. **మకరం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **కుంభం :** కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. **మీనం :** కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కు కుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదు ర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందో ళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

# అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!

సంకీర్తన



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

## శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివలింగాలను ఆరాధించడం వలన, పుణ్యరాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.



# నిజాయితీ గల చంద్రబాబు అరెస్టు చేయడమంటే, న్యాయానికి సంకెళ్లు వేయడమే

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రాహాం

అరకులోయ (విజయభాను న్యూస్) మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రవణ్ మాట్లాడు తూ రాబోయే రోజులో గుణాపట్టం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది అన్నారు ఈ కార్యక్రమం లో అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు,మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, డుంబ్రిగుడ తుడుము సుబ్బారావు,అనంతగిరి మండల అధ్యక్షులు బుజ్జి బాబు, హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు,శెట్టి లక్ష్మణుడు ,రాష్ట్ర ఎస్టి సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు,పెదాలబుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పలసీ శశి భూషణం నాయుడు,మదల సర్పంచ్ శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శులు ఆనంద్, సూర్యకాంతం,పాంగి నాగేశ్వరారావు,అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షులు కళావతి, ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు,డుంబ్రిగుడ మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం,ఎంపీటీసీ రమ టీడీపీ యువ నాయకులు సివేరి సురేష్ కుమార్, ఇచ్చావతి, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న మాజీ ఎంపీటీసీ దయానిది,అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు,టీడీపీ నాయకులు మాంద్యగురు స్వామి తేడాబారికి గెన్ను, గుజ్జెలి బొంజుబాబు,పాల్టాసింగి కామేశ్వరరావు,కొర్ర వాసుదేవరావు,నరంజి ప్రసాద్ బిడ్డ లక్ష్మణ్,కిల్లో లైకోన్ అర్జున్,చిరంజివి,నెగెల సుందర్ రావు, సోములు,దన్నయిక రమేష్ చట్టు అప్పలరాజు,నిలకంఠపాత్రో, సుబ్రహ్మణ్యం శివ సాగర్ రాంబాబు,నర్సు,కొర్ర శేషు గణేస్వరరావు గోపాల్,కూడా భూషణం రావు, సల్లంగి రవి కుమార్,రాము,దన్ను శంకర్ సోములు,సన్నీబాబు,తిరుపతి,వెంకటే,సురేష్ కుమార్ పవన్ కుమార్ శ్యామ్,రాజారావు,రవి కామేశ్వ్రరావు నాన్నరావు, ఆగటంబిడి ఆనంద్ దయానిది తిరుపతి త్రినాధ్, ఈశ్వరరావు, మాంద్యగురుసింహాద్రి, బాబురావు మహిళల నాయకులు ద్రౌపతి కిముడు మహేశ్వరీ, నూకరత్నం,మీనోతి,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గౌరీ పౌర్ణమి



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణం లచ్చయ్యపేట లో గౌరీ పౌర్ణమి ఘనంగా శనివారం నిర్వహించారు. పిచ్చుక నాగరాజు ఆధ్వర్యంలో వారి నివాసంలో నందీశ్వరున్ని ఉత్సవ విగ్రహంగా ఏర్పాటు చేశారు. పలు వీధులు చెందిన మహిళలు అధిక సంఖ్యలో వచ్చి నందీశ్వరుని దర్శనం చేసుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, పాల్గొని పూజ నిర్వహించారు

# మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకం..

–జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.



కాకినాడ : రామాయణ మహాకావ్యాన్ని ఈ సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి తన జీవిత కాలంలో పాప, పుణ్య కర్మలను ప్రక్షాళన చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా..శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ పట్టణ ఏఎంసీ చైర్మన్ పసుపులేటి వెంకట లక్ష్మి, అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమన్నారు. అడవుల్లో సంచరిస్తూ బోయవాడిగా జీవితం గడుపుతున్న వాల్మీకి మహర్షిగా తన జీవితాన్ని మలుచుకోవడమే కాకుండా ...అద్భుతమైన రామాయణ ఇతిహాసాన్ని సమాజానికి అందించడం ద్వారా సంస్కృత భాషలో ఆది కవిగా వాల్మీకి కీర్తి గడించారన్నారు. హిందూ ధర్మాలు, చరిత్ర, సంస్కృతి, నడవడిక, ఆచారాలు వంటి అంశాలు రామాయణ మహాకావ్యం మానవులపై అనితరమైన ప్రభావం చూపిస్తుందని ఆమె తెలిపారు. వాల్మీకి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించాల్సిన అవశ్యకత ఉందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి దేశ చరిత్రతో సంబంధం ఉన్న పెద్దలు, దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసి అమూల్యమైన సేవలందించిన మరెందరో మహానుభావుల యొక్క కీర్తి ప్రతిష్టలు, వారి జీవిత విశేషాలు నేటి తరానికి తెలిసే విధంగా ప్రముఖల జయంతి, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. బోయవాడిగా జీవించే వ్యక్తి వాల్మీకి మహర్షిగా మారిన పరిణామ క్రమం మనందరి జీవితాలకు గొప్ప ఆదర్శంగా నిలుస్తుందని ఆమె తెలిపారు. కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి మాట్లాడుతూ తప్పుడు మార్గంలో పయణిస్తున్న వ్యక్తి తన తప్పును సరిదిద్దుకొని మంచి మార్గంలోకి ఏ విధంగా పయనించాలో మహర్షి వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చున్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమానికి గౌరవ ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని వసతులతో చక్కని విద్యను అభ్యసించేలా తోడ్పటును అందిస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఇన్చార్జ్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి, పెద్దాపురం డీఎల్డీవో కెవిన్వీ ప్రసాద్ రాజు, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తి, బీసీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ జీ.సతీశ్ కుమార్, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారులు పివీవీ. ప్రసాద్, ఎన్.రాజేశ్వరి హెచ్.డబ్ల్యు.ఓలు ఇతర అధికారులు, వివిధ బీసీ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా చూసే సినిమా నరకాసుర - హీరో రక్షిత్



విశాఖ పట్నం: సుముఖ క్రియేషన్స్ బ్యానర్ పై లిపలాస ఫేమ్ రక్షిత్ హీరోగా అపర్ణ జనార్ధన్ హీరోయిన్ గా నటించిన నరకాసుర చిత్ర యూనిట్ బృందం శనివారం విశాఖలో సందడి చేసింది. సినిమా ప్రమోషన్ టూర్లో భాగంగా సిరిపురం హెూటల్ వివానలి లో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హీరో రక్షిత్ మాట్లాడుతూ, నరకాసుర సినిమాతో నవంబర్ మూడున ప్రేక్షకులు ముందుకు వస్తున్నాను. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకులు కొన్న టికెట్ కు పైసా వసూల్ వంటి సినిమా అని అభివర్ణించారు. సాంఘిక ఇతివృత్తం మీద తీసిన కుటుంబ సమేతంగా చూసే సినిమా అన్నారు. నాఫెల్ రాజ్ సంగీతం లో మూడు పాటలు వుంటాయి అన్నారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే కథ తో చిత్రం తెర కెక్కింది అన్నారు. హిందీ, తెలుగు, తమిళం కన్నడ, మలయాళం వంటి ఐదు బాషలలో విడుదల అవుతుంది అన్నారు. ఆంధ్రా తమిళనాడు బోర్డర్ ప్రాంతాల్లో చిత్ర షూటింగ్ జరిగింది అని చెప్పారు. తాను లారీ డ్రైవర్ పాత్ర పోషించాను అని వివరించారు. హీరోయిన్ అపర్ణ జనార్ధన్ మాట్లాడుతూ, తాను ఈ చిత్రంలో మంచి పాత్ర పోషించాను. ఈ చిత్రంలో మంచి కథ , కంటెంట్ కుదిరాయి అన్నారు. ఇందులో తాను కేరళ నుంచి వచ్చిన అమ్మాయి పాత్ర పోషించాను అని పేర్కొన్నారు. హీరోయిన్ సంకీర్తన మాట్లాడుతూ, ఇది పక్కా వినోద చిత్రం, తనకు తెలుగులో ఇదే మొదటి సినిమా అని తెలిపారు. దర్శకుడు సెబాస్టియన్ మాట్లాడుతూ, రెండున్నర ఏళ్ల కష్టం తో చిత్రం తీసాను అన్నారు. పలాస ను మించిన మూవీ ఇది అని చెప్పారు. రొటీన్ కథకు భిన్నంగా ఈ సినిమా వుంటుంది. అన్ని విభాగాలలో టెక్నాలజీ ఉపయోగించి తీసాము అన్నారు. ఇది డిఓషనల్ టచ్ వున్న సినిమా అన్నారు. మధ్య ప్రదేశ్ జబల్ పూర్, లంబ సింగి ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో షూటింగ్ చేసాము అన్నారు. దర్శకులు రాజ మౌళి, గుణ శేఖర్ ల వద్ద అసిస్టెంట్ గా పనిచేసిన అనుభవంతో దర్శకుడు అయ్యాను అన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అన్నారు. పలు ప్రాంతాల్లో సినిమా ప్రమోషన్ టూర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

రాజాం (విజయభాను న్యూస్) : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం పేదలకు వరమని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత డాక్టర్ తలే రాజేష్ అన్నారు. శనివారం మండలంలో గడిముడిదాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు క్షేత్ర స్థాయిలో కార్పోరేట్ వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని వెల్లడించారు. అనంతరం మెడికల్ క్యాంపును, పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో రాజాం ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, రాజాం పీఏసీఎస్ అధ్యక్షులు వాకముల్ల చిన్నంనాయుడు, జేసీఎస్ కన్వీనర్ కామోదులు శ్రీనివాసరావు, ఎంపీడీఓ శంకరరావు, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యంతర బెయిలు ఇవ్వాలి పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి



సాలూరు విజయ భాను న్యూస్ అక్టోబర్ 28 : సాలూరు పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ముందు 26వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి మోకాళ్ళపై నిలబడి సాలూరు తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్ మరియు పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అక్రమంగా కేసులు పెట్టి జైల్లో ఉంచిన మధ్యంతర బెయిల్ ఇవ్వకన్నా ఆపుతున్నారు అని తక్షణమే బెయిల్ ఇవ్వాలని సాలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఆధారాలు లేని అక్రమ అరెస్టుకు మరియు 50 రోజులు పూర్తయిన తర్వాత కూడా ఆయనకు మధ్యంతర బెయిల్ ఏసీబీ కోర్టు గాని, హైకోర్టు గాని, పై కోర్టు గాని ఏవి మంజూరు చేయకపోవడం దారుణమని అన్నారు. మంజూరు అవ్వకన్నా ఈ దుర్మార్గపు ప్రభుత్వము కుట్రలు పన్నుతున్నారని సాలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. కోర్టులు జోక్యం చేసుకొని వెంటనే బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జైల్లో గంజాయి పొట్లాలు విసిరి ఎవరికి అందుతున్నాయో ఎంక్వయిరీ చేసి వారి ఇరువురిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదే జైలు అధికారులకు దొరికిన సంగతి బయటికి రాకుండా వారు ఆపడం ఎంతవరకు సమంజసం అని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే జైల్లో డ్రోన్ కెమెరా ఎగరవేసిన వారిపై ఎంక్వైరీ చేసి వారి మీద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ మధ్యకాలంలో హిందూపురం పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ 2024వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చనిపోతారని ఆయన ఏవిధంగా చెప్తున్నారని అని, ఆయన పై ఎంక్వయిరీ చేసి తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పై విధంగా ప్రజలకు ఏలా తెలియజేశారు అని, అతను పై ఎంక్వయిరీ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, సాలూరు పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు, సాలూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేశ్వర రావు, పాచిపెంట మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ముఖియ సూర్యనారాయణ, సాలూరు పట్టణ మున్సిపల్ 24వ వార్డు కౌన్సిలర్ తర్లాడ లక్ష్మోజీరావు, యూత్ ప్రెసిడెంట్ మరియు 19 వ వార్డు కౌన్సిలర్ వైకుంఠపు హర్షవర్ధన్, పట్టణ పార్టీ నాయకులు బలగ పైడిరాజు, డబ్బి అన్నపూర్ణ రాపాక నాగరాజు, బృందావన్ అశోక్ కుమార్, వెంకటరమణ, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరిలో ఆకు ముడత పురుగు యాజమాన్యం

## మండలం లో అన్ని గ్రామాలలో కూడా పాటించండి, ఏఓ డిఏ రావు



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : ప్రస్తుతం వరి పొలాలలో ఆకుముడత పురుగు చాలా ఉధృతంగా ఉన్నందున, నర్సీపట్నం వ్యవసాయ అధికారి డి అప్పారావు కొన్ని సూచనలు చేశారు.వాటి వివరాలు మీకోసం....పిచికారి చేయడానికి ముందుగా... పొలానికి అడ్డంగా తాడుని లాగడం ద్వారా ఆకు ముడతలలో ఉన్న పురుగు రాలుతుంది. పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి, సాయంత్రం సమయాలలో, మొక్క పూర్తిగా తడిచేలాగా పిచికారి చేసుకోవడం ద్వారా అధిక శాతం పురుగుని నియంత్రించవచ్చునన్నారు. ఇంతవరకు మందు కొట్టని వారు... క్లోరోపైరీఫాస్ మందు ఎకరాకు 500 మిల్లీలీటర్లు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందు ఎకరాకి 400 గ్రాములు పిచికారి చేయడం ద్వారా నియంత్రించుకోవచ్చున్నారు. ఇప్పటికే ఒకసారి ఆకుముడత పురుగుకి మందు కొట్టి మరల కొట్టేవారు లేదా పురుగు ఉధృతి అధికంగా ఉన్న పరిస్థితుల్లో... (తక్కువ ధర నుంచి మధ్యస్థ ధరలో) ఎమామెట్టిన్ బెంజోయేట్ పొడిమందు ఎకరాకు 80–100 గ్రాములు చొప్పున, లేదా... ఫ్లూ బెండమైడ్ ఎకరాకు 40–50 మిల్లీలీటర్లు లేదా క్లోరాంత్రినిలిప్రోల్ (కోరాజిన్) ఎకరాకు



60–80 మిల్లీలీటర్లు, లేదా ఇండాక్సాకార్బ్‌ంనోవాల్యురాన్ మందు ఎకరాకు 300 నుంచి 350 మిల్లీలీటర్లు లేదా నోవాల్యూరాన్ + ఎమామెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 300 మిల్లి లీటర్ల వరకు వాడవచ్చున్నారు. ధర ఎక్కువైనా పర్వాలేదు పూర్తిగా తగ్గిపోవాలి అనుకునేట్లయితే స్పైనటోరం ఎగరాకు 100 మిల్లీలీటర్లు, లేదా స్పైనోశాడ్ 60 మిల్లీలీటర్లు ఏదో ఒకటి పిచికారి చేసుకోవడం మంచిదన్నారు. మనం మంచి మందు వాడిన తరువాత, మన పక్క రైతు కూడా మంచి మందులు వాడితేనే పురుగు పూర్తిగా అదుపులో ఉంటుందన్నారు. ఒకవేళ పక్క రైతు మంచి మందు వాడకపోయినట్లయితే ఆ పురుగు మళ్లీ మన పొలంలోకి కూడా వస్తుంది కాబట్టి... విలువైన మంచి సమాచారాన్ని పక్క రైతులతో కూడా పంచుకుందాం అని కోరారు.

# ఆక్రమణలు తొలగింపు


యానం : జాతీయ రహదారి 216 ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డులో పలువురు వ్యాపారులు ఆక్రమణలకు ప్రభుత్వ స్థలంలో వెరపాటు చేసుకున్న రేకుల షెడ్లు, కిల్లి బడ్డీలు, తోపుడుబళ్లను ఆదికార్లు తొలగించారు. స్థానిక యానం రెవెన్యూ పరిధిలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్నటువంటి ఎన్ హెచ్ స్థలంలో ఆక్రమణలకు పాల్పడిన పలువురు వ్యాపారులకు గత ఆరు నెలలుగా జాతీయ రహదారి భద్రత, పర్యవేక్షణ ప్రతినిధులు నోటీసులు జారీ చేసినప్పటికీ రోజు రోజుకి సర్వీస్ రోడ్లో పెరుగుతున్న అక్రమాల వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకోవడమే కాకుండా వాహనదారులకు అనేక అంతరాయాలు ఏర్పడుతున్నట్లు పలు ఫిర్యాదుల మేరకు శనివారం ఉదయం పోలీసులు, రెవెన్యూ అధికారులు సహాయ సహకారాలతో జాతీయ రహదారి పర్యవేక్షణ ప్రతినిధులు ఆధ్వర్యంలో తొలగింపులు చేపట్టారు ఈ కార్యక్రమంలో సీఐ షణ్ముగం, ఎస్ఐలు పూవ్వల వీరభద్ర స్వామి, శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు, కాళే సుబ్రహ్మణ్యం తదితర పోలీస్ సిబ్బందితోపాటు డిప్యూటీ తాసిల్దార్, విఏఓలు, సర్వే అధికారులు, ఎన్ హెచ్ అధికారులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు



## మహిళ అదృశ్యం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలీ మండలం రాజుల తాళ్ళవలస కు చెందిన మహిళ అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందనీ పోలీసులు చెప్పారు.రాజుల తాళ్ళవలస లో ఉంటున్న అరసవిల్లి కృష్ణమ్మ(65) విజయనగరం,కొత్తవలస గ్రామంలో ఉంటున్న తన పెద్ద కుమార్తె రమణమ్మ ఇంటికి 23 వ తేదీన సాయంత్రం వెలతాననీ చెప్పి ఇంటినుంచి బయలుదేరి వెళ్ళింది. అయితే అదేరోజు రాత్రి కృష్ణమ్మ కుమారుడు శ్రీను తన అక్కకు అమ్మ వచ్చిందా అని ఫోన్ చేసాడు. అయితే రమణమ్మ రాలేదనీ చెప్పడంతో బంధువులు,స్నేహితులును వాళ్ళ అమ్మ వివరాలు కనుక్కన్న ఆచూకీ తెలియలేదు. దాంతో శుక్రవారం పోలీస్ స్టేషన్ లో భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. శ్రీను ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.




# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్ల జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.


# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కొనే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీా=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# భారత ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు





విశాఖపట్నం, : భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఒక రోజు విశాఖ పర్యటన అనంతరం శనివారం సాయంత్రం ఐ.ఎన్.ఎస్ డేగాలో రాష్ట్ర గవర్నర్, నేవీ అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసి, తిరుగు పయనమైన ఉప రాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి మరియు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జ్ఞాపికను అందజేశారు. తదుపరి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, జిల్లా ఇన్ చార్జి మంత్రి విడదల రజని, తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్క్ వీడ్కోలు పలికారు. అలాగే రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహ రావు, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమీషనర్ ఎ.రవిశంకర్, ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు



## ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ఆంధ్ర వైద్య కళాశాల పైలాన్ ఆవిష్కరణ



ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫోటో సెషన్ లో పాల్గొన్నారు.

ఈ పర్యటన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు జె. సుభద్ర, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహరావు, సియం రమేష్, పార్లమెంటు సభ్యులు బి.వి. సత్యవతి, ఎం.వి.వి. సత్యనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె. నివాస్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ అధ్యక్షులు డా. టి. రవి రాజు, ఎ.ఎం.సి కళాశాల ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డా. పి.అశోక్ కుమార్, పలువురు జిల్లా వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.





# అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చెయ్యండి

## – జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

అనకాపల్లి : అక్టోబర్ 28:– అనకాపల్లి జోన్ లో చేపడుతున్న పలు రోడ్ల విస్తరణ, మరామ్మతులు, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ సంబంధిత జి.వి.ఎం.సి.అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలో " Y " జంక్షన్ నుండి సుంకర మెట్ట, శారద బ్రిడ్జి వరకు, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షను, తదితర ప్రాంతాలలో పర్యటించి అనకాపల్లి జోనల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ అనకాపల్లి జోన్ లో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలైన వై జంక్షన్ నుంచి సుంకర మెట్ట వరకు రోడ్డు విస్తరణ, సెంటర్ మీడియను, సెంట్రల్ లైటింగ్ పనులు, సుంకరమెట్ట నుండి శారద బ్రిడ్జి వరకు బీటీ రోడ్ ఫార్మేషన్, ఫుట్ పాత్ ఏర్పాట్లు, సెంట్రల్ మీడియను పనులు, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ, ఫుట్పాత్తులు బీటీ రోడ్ ఫార్మేషన్ పనులు, రోడ్ల విస్తరణలో ఆటంకంగా ఉన్న చెట్లను ట్రాన్స్ ప్లాంటేషన్, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణరాజు ను, సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజుపాలెం జంక్షన్ నుండి వల్లూరు

వరకు విస్తరించిన రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటే ఏర్పాట్లు చేయాలని, గుండాల జంక్షన్ వద్ద ఉన్న కళ్యాణ మండపం, సచివాలయం భవనానికి మరమ్మతులు చేపట్టి ఆధునికరించే పనులు త్వరితంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ పి రవికృష్ణరాజు అనకాపల్లి జోనల్ కమీషనర్ వెంకటరమణ, పర్యవేక్షక ఇంజనీర్ పు రామమోహన్ రావు, కృష్ణారావు, , డిప్యూటీ డైరెక్టర్ పార్టికల్చర్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ లు చిరంజీవి, దిలీప్, ఎ.సి.పి. ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బీసీలు సీఎం కావాలి

## – 9 న బీసీ ల మహా సభ – ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్



ద్వారకానగర్(విజయభాను న్యూస్) : తెలుగు రాష్ట్రాల్లో బీసీలు ముఖ్య మంత్రులు కావాలి అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ పేర్కొన్నారు. అశీలమెట్ట ప్రజాశాంతి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పలు బీసీ సంఘాలు తమ పార్టీకి మద్దతు ప్రకటించాయి అని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా శాంతి పార్టీ కార్యాలయం లో నవంబర్ 9 ఉదయం 10 గంటలకు బీసీ మహాసభ జరుగుతుంది అన్నారు. ఈ సభలో విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, ఉబయ గోదావరి జిల్లా బీసీ సంఘాలు పాల్గొంటాయి అన్నారు. రాష్ట్రంలో అగ్ర వర్ణాల నేతలే సీఎం లు అవుతున్నారు అని తెలిపారు. తాను వచ్చే ఎన్నికల్లో విశాఖ ఎంపి గా పోటీ చేస్తాను అని తెలిపారు. తాను స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకున్నాను అన్నారు. విశాఖ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో నాలుగు లక్షల మంది క్రైస్తవ ఓటర్లు ఉన్నారు. ఐదు వేల చర్చిలు వున్నాయి అన్నారు. పాలన్న రావాలి – పాలన మారాలి అని నినాదం తో ఎన్నికల్లో పోటీ చేస్తాము అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కోటి మంది నిరుద్యోగులు వున్నారు అని తెలిపారు. వీరికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తుమ్మిడి బ్రదర్స్ అధినేత రామ్ కుమార్ మాట్లాడుతూ కే ఏ పాల్ ను విశాఖ ఎంపి గా గెలిపించాలి అని కోరారు. బీసీ ఎస్సీ ఎస్టీ లు ఐకమత్యం లేనందునే అధికారాని కి దూరంగా వున్నారు అని విచారం వ్యక్తం చేశారు. అనంతరం తుమ్మిడి బ్రదర్స్ అధినేత రామ్ కుమార్ , బీసీ నాయకులు ఎస్ ఏ రమణ, ఎస్ సీ అప్పారావు, పలువురు మహిళలను పార్టీలోకి ఆహ్వానిస్తూ పాల్ కండువాలు వేశారు. మీడియా సమావేశంలో ప్రజా శాంతి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రి రిపబ్లిక్‌డే పరేడ్ శిక్షణకు ఎంపికైన ఏయూ విద్యార్థులు




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ప్రి రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) నుంచి ఐదుగురు వలంటీర్లు ఎంపికయ్యారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఈ రోజు అభినందించారు. ఏయూ అనుబంధ కళాశాలకు చెందిన అశ్రీన మీర్జా మహమ్మద్, కె.రచన, కె.కేధ శ్రీ, పి.హేమలత, ఎస్.కళ్యాణిలు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగే ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఇటువంటి కార్యక్రమాలకు ఎంపిక కావడం పట్ల వీసీ సతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో కె.ఎల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పార్ధసారధి వర్మ, ఏయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్ లో మెరిసిన తెలుగోడు



విశాఖ రూరల్ మధురవాడ (విజయభాను న్యూస్) : కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని ఓ యువకుడు నిరూపించాడు. శుక్రవారం చైనాలో జరిగిన 19వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశాఖకు చెందిన గీతం ఇంజనీరింగ్ విద్యార్థి కంచరపు వైష్ణవ వేమం పతకాలు కొల్లగొట్టాడు. ఇన్ లైన్ కేటగిరి అలాగే పెయిర్ క్యాటగిరీలో బ్రొంజ్ మరియు వెండి పతకాలు అందుకొని చైనా గడ్డపై తెలుగోడి సత్తా చాటాడు. పదేళ్ల కృషి పట్టుదల కారణంగానే ఈ రెండు విభాగాలలో పతకాలు సాధించి దేశ గౌరవం నిలబెట్టారు. రానున్న కాలంలో మరిన్ని ఛాంపియన్షిప్లు గెలిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకు స్కేటింగ్లో మెలకువలు నేర్పిన గురువులు సత్యనారాయణ, చిట్టిబాబులకు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు రామ గోవింద్, సంతోషి లక్ష్మీల ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు

# వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

## సంయుక్త కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్



విశాఖపట్నం, **(విజయభాను న్యూస్) :** ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని సంయుక్త కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని, సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవిగా, రామాయణాన్ని సంస్కృతంలోనే పద్యాలతో రచించిన ఆధికవిగా గుర్తింపుపొందారని తెలిపారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని జెసి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారిని శ్రీదేవి, ఏవో ఈశ్వర రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రి రిపబ్లిక్‌డే పరేడ్ శిక్షణకు ఎంపికైన ఏయూ విద్యార్థులు



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ప్రి రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) నుంచి ఐదుగురు వలంటీర్లు ఎంపికయ్యారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఈ రోజు అభినందించారు. ఏయూ అనుబంధ కళాశాలకు చెందిన అశ్రీన మీర్జా మహమ్మద్, కె.రచన, కె.కేధ శ్రీ, పి.హేమలత, ఎస్.కళ్యాణిలు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగే ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఇటువంటి కార్యక్రమాలకు ఎంపిక కావడం పట్ల వీసీ సతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో కె.ఎల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పార్ధసారధి వర్మ, ఏయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com